ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




గురువారం 21 మే 2026
సంపుటి: 28 సంచిక: 53
Thursday 21 May 2026
Vol.No 28 Issue No .53
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

- కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలి
- దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,మే20 :తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు మిగతా2లో..

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్ టి సి సి ఐ బృందం సభ్యులు



హైదరాబాద్, మే 20 ( విజన్ ఆంధ్ర ) : ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ బృందం సభ్యులు బుధవారం ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎఫ్టీసీసీఐ బృందం సభ్యులు సీఎం ను ఎఫ్టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎఫ్టీసీసీఐ అధ్యక్షులు ఆర్ రవి కుమార్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎఫ్టీసీసీఐ డైరెక్టర్ సంగీత, ఎఫ్టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి లు వున్నారు.

## తెలంగాణ ఉన్నత విద్యా సంస్కరణలపై గవర్నర్ సమీక్ష

రాష్ట్ర విశ్వ విద్యాలయాలపై సమగ్ర సమావేశాలకు సూచన

భవిష్యత్తు లక్ష్యాలను వివరించిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి



విజన్ ఆంధ్ర(20)హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర విశ్వ విద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డితో మిగతా2లో..



# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

- 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు



## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే20 : ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్–జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. మిగతా2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన 2025 ట్రైనీ ఐఏఎస్ బ్యాచ్ ఐఏఎస్ అధికారులు...



హైదరాబాద్, మే 20 (విజన్ ఆంధ్ర) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బుధవారం ఎంసీఆర్ హెచ్ ఆర్ డి భోది పెవిలియన్ లో 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. మిగతా2లో..

## సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం


- పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం



న్యూఢిల్లీ,మే20 : భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ మిగతా2లో..

## నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్
- తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం





హైదరాబాద్,మే 20 : సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక మిగతా2లో..

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



కొమరం భీమ్ ఆసిఫాబాద్,మే20 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. మిగతా2లో..

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

- వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ



న్యూఢిల్లీ,మే20 : కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. మిగతా2లో..

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం
- నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



న్యూఢిల్లీ,మే 20 : విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని మిగతా2లో..



## గంగమాంబ జాతరలో పాల్గొన్న చంద్రబాబు

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులు

చిత్తూరు,మే 20 : చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం మిగతా2లో..

## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ



న్యూఢిల్లీ,మే 20 : బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎవి మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు మిగతా2లో..